# కొరింథీ లేఖనముల భావము

## (The Meaning of the Corinthian Scriptures)

నేటి ఆధునిక బైబిలు విద్యార్థులమైన మనకు కొరింథీ పత్రికలు ఏం భావాన్నిస్తున్నాయో దృఢపరచుకోవడానికి మనం ఇప్పుడు సిద్ధంగా ఉన్నాం. ప్రతి తరము నందున్న ప్రజలందరి జీవితాలకు ఈ లేఖనాలు తగినవైయున్నాయి. లోకంలో ఉన్న వివిధ సంస్కృతులన్నిటిలోను ప్రతి సమాజం కోసం జీవితాన్ని గూర్చి అవి సత్యమైయున్నాయి. ఇది నిజము ఎందుకంటే ఒకే ఉద్దేశం నిమిత్తం ప్రజలందరినీ సృష్టించిన ఒక దేవుడు ఉన్నాడు. ప్రజలందరి ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చెను. ఈ లేఖనాలను వ్రాయటానికి పరిశుద్ధాత్మ పౌలును ప్రేరేపించెను; కాబట్టి, అవి ప్రతి మానవుని జీవితంలో ఎదురయ్యే వాటిని వివరిస్తాయి. అవి దేవుని క్రొత్తనిబంధన కొరకు మరియు మానవాళి కొరకు యేసు బోధించి బయలుపరచిన జీవ నియమాలు.

రెండువేల సంవత్సరాల క్రితం అకయ నందున్న "నిజ జీవిత" పరిస్థితి సందర్భంలో ఈ లేఖనాలు మనకు తెలియజేయడ్డాయి. అప్పుడు అకయ నవీన గ్రీసుదేశము. 1వ భాగం మరియు 2వ భాగంలో ఈ పత్రికలు ఏ సంఘమునకు పంపబడినవో ఆ సంఘ పరిస్థితిని గూర్చి మనం తెలుసుకున్నాము. మన గత పాఠాల అభ్యాసంలో ఈ లేఖనాలు కొరింథీ సంఘానికి మొదట ఎలాంటి భావాన్నిస్తున్నాయో దృఢపరచు కొనుటకు మనల్ని మనం సిద్ధపరచుకున్నాము. అసలైన గ్రహీతలకు సూత్రాలు ఏ భావాన్నిచ్చాయో అలాంటి పరిస్థితులకు అన్వయించ బడినప్పుడు నేటి క్రైస్తవులకు అవి అదే భావాన్ని ఇస్తాయి. మనం నేర్చుకున్న ఈ సూత్రాలలో "నిజజీవిత" ఏర్పాట్లలో సమానమైన పరిస్థితులకు మనం దైవిక సత్యాలను అన్వయిస్తాం.

దేవుని సంఘ సభ్యులైన ప్రజలకు పౌలు వ్రాశాడు. ఈ సంఘం క్రీస్తు శరీరముగా పని చేస్తుంది. వారు ప్రభువైన యేసుక్రీస్తు నామమునందును దేవుని పరిశుద్ధాత్మ యందును ఎడతెగక కడుగబడుతూ, పవిత్రపరచబడుతూ మరియు నీతిమంతులుగా తీర్చబడుతూ ఉండిరి. వారు అకయయందంతట దేవుని ఆలయమైయుండిరి. తండ్రియైన దేవుడు పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి ద్వారా ప్రతి సంఘసభ్యునితో తన కుమారులు, కుమార్తెలుగా సహవాసాన్ని కొనసాగించాడు. అదే సమయంలో వారు దేవుని రాజ్య పౌరులైయుండిరి. వారు సాతాను రాజ్యంలో నుండి బయటికి పిలువబడి దేవుని రాజ్యంలోనికి మార్చబడిన ప్రజలు (అపో. కార్య. 26:18).

కొరింథీ క్రైస్తవులు దేవుని కుమారులుగాను కుమార్తెలుగాను గుర్తించబడ్డారు; అయినను, ఆదాము స్వభావంగల శరీరంలో వారు నివసించారు. దీని అర్థమే మిటంటే వారు తెలుసుకొను సామర్థ్యం గలవారై యుండిరి మరియు చెడుకు పైగా మంచిని ఎన్నుకొనుటకు వారికి వారే భాధ్యులైయుండిరి. మన వృద్ధిచెందుతున్న క్రమములో మానవాళి ప్రతీ సారి మంచిని ఎన్నుకోలేరు. ఇందువలననే యేసు ఒక్కొక్కరి విశ్వాసమును బట్టి క్రైస్తవుల కోసం తన్నుతాను ప్రాయశ్చిత్తార్థ బలిగా అర్పించుకున్నాడు. ఈ కృప క్రైస్తవులకు దేవునితో సమాధానాన్ని అనుగ్రహిస్తుంది. మనము దేవుని ప్రేమను మరియు పరిశుద్ధాత్మతో సహవాసాన్ని ఆనందిస్తాము (2 కొరింథీ. 13:14).

ఈ వరుసలో 1వ భాగం మరియు 2వ భాగం యొక్క మన అభ్యాసాల నుండి మనం అర్థం చేసుకొనినట్లుగా పైన చెప్పబడిన బోధలు దేవుని జ్ఞానమైయున్నాయి. దేవుని జ్ఞానము, దేవుని రాజ్యము యొక్క చట్టము మరియు శక్తియైయున్నది. అలాగే ఇది దేవుడు కొంత మంది మానవుల్ని తన రాజ్యంలో నిత్యత్వమందు తనకు బిడ్డలుగా కలిగియుండే మార్గమైయున్నది. ఆయన జ్ఞానము యేసుక్రీస్తునందు పని చేస్తూఉన్నది. ఇది మనుష్య జ్ఞానంకంటె ఎంతో ఉన్నతమైనది, అతని లేక ఆమె మేథాస్థాయి కంటే మించినది.

పౌలు కొరింథీ పత్రికలను వ్రాయటానికి ముఖ్య కారణం ఏమిటంటే, కొంత మంది సంఘ సభ్యులు దేవుని జ్ఞానాన్ని ప్రక్కనపెట్టి మనుష్య జ్ఞానంతో ప్రయోగం చేయడం ప్రారంభించుచున్నారు. కొంత మంది శక్తిమంతులైన వ్యక్తుల చుట్టూ వారు విభజించబడడం ప్రారంభించారు. సంఘంలో ఇలాంటి విభజనను నమోదు చేసింది ఇదే మొదటిసారి; అయినను ఇది చివరి సారిగా జరిగింది కాదు. సభ్యులు తమ స్వజాతిలో ఒకరి చుట్టూ తిరుగుతున్న సందర్భమది. ఇది ఎల్లప్పుడూ సంఘంలో విభజన మూలానికి ఉండే ఒక పరిస్థితి. తలాంతుగల వర్తమానికుడు "వ్రాయబడిన దాని కంటే" మించి చెబుతాడు. అతడు/ఆమె ఏమి వ్రాయబడిందో తెలియని ప్రజల్ని తమను అనుసరించేలా ఆకట్టుకుంటారు. కొరింథీ సంఘంలోని సమస్య ఇదే. గత రెండువేల సంవత్సరాల నుండి ఇది అనేక గుంపులను తయారు చేసింది. పౌలు కారణాన్ని, ఫలితాన్ని చూపించాడు.

> *సహోదరులారా, మీరు మమ్మును చూచి, **లేఖనములయందు వ్రాసియున్న** సంగతులను **అతిక్రమింపకూడదని** నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొకని మీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను.*
>
> *1 కొరింథీ. 4:6, 7.*

మన అభ్యాసములలోని మిగిలిన భాగము కొరింథీ పత్రికలలోని లేఖనాల భావాన్ని గ్రహించడానికి అంకితం చేయబడుతుంది. అవి వ్రాయబడిన దాని కంటే మించి వెళ్లకూడదని కోరు క్రైస్తవుల కోసమైయున్నవి. దేవుని జ్ఞానం వలన జీవించాలని కోరువారికి ఈ లేఖనాలు ఆసక్తిదాయకమైనవి. 1 మరియు 2 భాగాలలో మనం మన వివరణాత్మక పనిని జరిగించాము; అంటే మనం చారిత్రాత్మక విశ్లేషణను మరియు సాహిత్యపరమైన విశ్లేషణను జరిగించాము. ఇప్పుడు మనం వ్యాఖ్యానశాస్త్రం అనే శీర్షిక క్రింద పని చేద్దాం. అంటే నేటి క్రైస్తవులకు లేఖనాల భావమేమిటో నేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

3వ భాగంలోని పాఠాలు 1వ కొరింథీ పత్రిక ఒకటవ అధ్యాయం నుండి ఆరవ అధ్యాయం వరకు చదువుటకు సమర్పించబడ్డాయి. మనం ఈ భాగాన్ని చదువుతూ ఉండగా కొంత

వివరణాత్మకమైన చారిత్రాత్మక విశ్లేషణను మరియు సాహిత్యపరమైన విశ్లేషణను జరిగించాల్సిన అవసరమున్నది. అదే సమయంలో మన క్రొత్త విశ్లేషణ ఫలితాన్ని కొరింథీ పత్రికల విశాలమైన చారిత్రాత్మక దృష్టిలోనికి తీసుకువెళదాం. ఈ విశాలమైన చారిత్రాత్మక దృష్టి అనే ఈ పనిని మనం ఇప్పటికే జరిగించాము. ఒక్కో పత్రిక యొక్క వివిధ భాగాలను మనం చదువుతుండగా 1వ భాగాన్ని మరియు 2వ భాగాన్ని మన కోసం పత్రికల భావమేమై యున్నదో తెలుసుకొనుటకు మనం తిరిగి పరిశీలించాల్సిన అవసరమున్నది. అయినప్పటికినీ, ఆనాటి మరియు నేటి సంఘం కోసం పరిశుద్ధాత్మని నుండి పొందిన సారాంశం కొరకు పౌలు వృద్ధిపరచిన అతని నిర్మాణాన్ని మనం అనుసరిద్దాం.

**పౌలు 1వ మరియు 2వ కొరింథీ పత్రికల కోసం ప్రామాణికమైన ఆరు భాగాల పత్రికా రూపాన్ని ఉపయోగించాడు.**

1. **గ్రంథకర్త.** 1 & 2 కొరింథీ 1:1. "దేవుని చిత్తము వలన యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడుగా నుండుటకు పిలువబడిన పౌలు."

   దయచేసి 1వ భాగం, రెండవ పాఠాన్ని పరిశీలించండి. పౌలు "సహోదరుడైన సొస్తెనేసు"ను 1వ కొరింథీ పత్రికకు సహ-గ్రంథకర్తగా పేర్కొన్నాడు. బహుశా, సమాజమందిర అధికారియై యుండి గల్లియోను న్యాయ పీఠం ఎదుట యూదుల చేత కొట్టబడిన సొస్తెనేసు ఇతడే కావచ్చు (అపొ. కార్య. 18:17). పత్రికలో ఇతడు చేసింది గాని పత్రికలో పేర్కొనబడిన అంశాలలో ఇతడు ప్రత్యక్షంగా కల్పించుకోవడం గాని కనబడకపోగా, అతని పేరును చేర్చడం అనేది ఒకవేళ పౌలు తన పత్రికల లక్ష్యాలను చేరుకోవడంలో ఒక వ్యూహమైతే అది మనలను ఆశ్చర్యపరుస్తుంది.

   ఒక రకంగా చెప్పాలంటే, అది కొంత మంది తెలివైన యూదులు సువార్తను అంగీకరించి క్రీస్తు శరీరంలో నాయకులుగా పనిచేశారని చూపిస్తుంది. ఇది ఇతర యూదులను అలాగే కొంత మంది అన్యులను ప్రోత్సాహపరచి యుండ వచ్చును. అదే సమయంలో అతని పేరును చేర్చటాన్ని బట్టి అపొస్తలులమని చెప్పుకుంటున్న కొంత మంది నీచ ఆత్మగల యూదా నాయకులను గూర్చి సంఘానికి గుర్తు చేసినట్లుయుండవచ్చును. ఆ విధముగా, ఇది కొంత మంది సభ్యులు "వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండు" నట్లు ప్రోత్సాహపరచి యుండవచ్చు (2 కొరింథీ. 6:17). 2వ కొరింథీ పత్రికకు తిమోతిని సహాయ గ్రంథకర్తగా పౌలు చెప్పటానికి కారణముందనుటకు సందేహమే లేదు.

2. **"కొరింథులో నున్న దేవుని సంఘమునకు."** 1 కొరింథీ. 1:2.

   "కొరింథులోనున్న దేవుని సంఘమునకును, అకయయందంతటనున్న పరిశద్ధు లందరికిని" (2 కొరింథీ. 1:1).

పౌలు రోమాలో నున్న క్రైస్తవులకు కొరింథు నుండి వ్రాసినప్పుడు "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" రోమా 16:16 అని అతడు అన్నాడు. పైన చెప్పబడిన రెండు సందర్భములలో ఏ సందర్భములోనూ సరియైన పేరుగా సంఘము అనే పదం వాడబడలేదనేది స్పష్టం. "సంఘము" అనే పదం "ఎక్లెషియా" అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. "ఎక్" అంటే "బయటకి." "క్లెసిస్" అంటే "పిలుచుట." ఇది, క్రొత్త నిబంధనలో "సంఘము" అనే పదం యొక్క సాధారణ వాడుక కోసం చట్రాన్ని ఏర్పాటు చేస్తుంది. మనం ఇలా అడుగుతాం, ఈ ప్రజలు ఎక్కడ నుండి పిలువబడ్డారు? వారిని పిలిచింది ఎవరు? వారు పిలుపును అంగీకరించు నిమిత్తం వారికేమి అనుగ్రహించబడింది? "శుభవార్త" ఏమై యుండెను? ఇప్పుడు వారు ఈ పిలుపును అంగీకరించారు, వారెక్కడ ఉంటారు?

పౌలు కొరింథు నుండి థెస్సలొనికకు పత్రికను వ్రాసినప్పుడు, అతడు "యూదయలో క్రీస్తుయేసునందున్న దేవుని సంఘములను" (థెస్స. 2:14) అన్నాడు. అంటే పిలుపును పంపించింది దేవుడేనని ఇది గుర్తిస్తుంది మరియు వారు "క్రీస్తు నందు"ఉన్నారని మనకు చెప్తుంది. వారు పరిశుద్ధులైయుండునట్లు పిలువబడ్డారు (2వ.). యేసే వారికి ప్రభువు. పిలువబడకముందు వారెక్కడ ఉన్నారు? వారు అంధకార రాజ్య సంబంధమైన అధికారంలో ఉండిరి. వారిని "తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది" (కొలొస్స. 1:13, 14). దయచేసి 1వ భాగం, ఒకటవ పాఠంలో ఉన్న 4వ అంశాన్ని మరియు 1వ భాగంలోని రెండవ పాఠం యొక్క ఉపోద్ఘాతాన్ని తిరిగి మరలా చూడండి.

కొరింథులోనున్న దేవుని సంఘము సాతాను రాజ్యములో నుండి దేవుని రాజ్యములోనికి పిలువబడిన ప్రజల గుంపైయుండెను (అపొ. కార్య. 26:18). మొదటి శతాబ్దంలో సంఘము అనే పదము యొక్క సాధారణ లౌకిక వాడుక అపొ. కార్య. 19:39లో కన్పిస్తుంది. ఇక్కడ ఇది "సభ" అని తర్జుమా చేయబడింది. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును వారికి ప్రభువుగా చేసెను; ప్రతిఫలంగా, ఆయన దానిని దేవుని యొద్దకు తీసుకువెళ్ళునంతవరకు అది యేసు రాజ్యమై యుండెను (1 కొరింథీ. 4:20; 15:24-28; ఎఫెసీ. 5:5). క్రీస్తు కోసం పౌలు సువార్తీకరణ చేసే ప్రతి చోట అతడు దేవుని రాజ్యాన్ని ప్రకటించాడు. దీనికి ప్రతిఫలం ఏమిటంటే కొరింథులోనున్న దేవుని సంఘమే. అతడు కొరింథుకు వచ్చి క్రీస్తు సంఘాన్ని ప్రకటించి దేవుని రాజ్యాన్ని స్థాపించ లేదు.

3. **"మన తండ్రియైన దేవుని నుండియు, ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపా సమాధానములు మీకు కలుగును గాక."** (1 కొరింథీ. 1:3; 2 కొరింథీ. 1:2).

పౌలు తిమోతికి వ్రాసిన రెండు పత్రికలలో తప్ప తన క్రొత్త నిబంధన పత్రికల న్నిటిలోను "కృపా సమాధానములు" అనే వరుసను అతడు ఉపయోగించాడని దయచేసి గమనించండి. తిమోతికి వ్రాసిన ఆ పత్రికలలో అతడు "కనికరము" అనే పదాన్ని వాటికి జోడించాడు. అతడు థెస్సలొనీకయ సంఘానికి వ్రాస్తూ "మన తండ్రియైన దేవుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు" అనే దానిని కూడా అతడు ప్రక్కన పెట్టాడు. ఈ పత్రికా రూపంలో రెండో అంశంలో అతడు ఇలా వ్రాసాడు, "తండ్రియైన దేవుని యందును ప్రభువైన యేసుక్రీస్తు నందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు" (1 థెస్స. 1:1). బహుశా, అతడు కొలొస్సయ సంఘానికి చెప్పినప్పుడు కూడా అదే ఆలోచనను వ్యక్తపరిచాడు, "ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడి యున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు" (కొలొస్స. 3:3, 4).

ఎందుకంటే, "దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు," అని అపొస్తలుడైన యోహాను చెప్పినట్లుగా, కేవలం ఆయన కృపను బట్టి క్రైస్తవులు దేవునితో **సమాధానాన్ని** కలిగియున్నారు. పౌలు రెండు పత్రికలలోను దేవునితోగల వారి సమాధానానికి ఉన్న ఆధారాన్ని గూర్చి కొరింథీయులకు జ్ఞాపకం చేసాడు. ఈ విషయమై మరింత వివరణ కోసం 2 కొరింథీ. 5:16-21 చదవండి. కృపా సమాధానములు మన చివరి తీర్పు నొద్ద అంశములు కావని పౌలు కొరింథీయులకు ఇంకా జ్ఞాపకం చేస్తూనే ఉన్నాడు. "అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీ. 5:10).

4. **ప్రార్థన:** 1 కొరింథీ. 1:4-9; 2 కొరింథీ. 1:3-7.

"క్రీస్తుయేసునందు మీకు అనుగ్రహింపబడిన దేవుని కృపను చూచి, మీ విషయమై నా దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" (1 కొరింథీ. 1:4). "కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక. దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు, ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు" (2 కొరింథీ. 1:3, 4).

పౌలు 1వ కొరింథీ పత్రికలో గ్రహీతల కొరకైన తన ప్రార్థనను ప్రారంభించాడు; అయినను, పత్రిక నిర్మాణంలో అతడు పని చేసిన విషయాలను పరిచయం చేసాడు. ఉదాహరణకు, "సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను" అనే వాటిని గూర్చి అతడు వారికి జ్ఞాపకం చేసాడు. పత్రిక నిర్మాణంలో వారు క్రైస్తవులు కాక మునుపు లోకంలో ఉన్న వారి స్థితిని అతడు వారికి జ్ఞాపకం చేస్తున్నాడు (1 కొరింథీ. 1:26). వారు తమ క్రొత్త సామర్థ్యాలను గూర్చి అతిశయిం చుచున్నారు గనుక పౌలు వారినిలా అడిగాడు, "నీకు కలిగిన వాటిలో పరుని వలన నీవు పొందనిది ఏది? పొందియుండియు పొందనట్టు నీవు అతిశయింపనేల?" (1 కొరింథీ. 4:7).

సంఘాన్ని నడిపించడానికి మరియు కట్టడానికి వారు పొందిన ఆత్మీయ వరాలను గూర్చి కూడా అతడు వారికి జ్ఞాపకం చేసాడు. ఈ పత్రిక నిర్మాణంలో ఈ ఆత్మీయ వరాలను గూర్చిన వారి అతిశయానికి ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడింది. 1 కొరింథీ. 12-14 అధ్యా॥ చూడండి.

2 కొరింథీ పత్రికలోని పౌలు ప్రార్థన అదే విధానాన్ని అనుసరించింది. దయచేసి 2వ భాగం, ఐదవ పాఠం యొక్క ప్రారంభాన్ని చూడండి.

5. **1 కొరింథీ పత్రిక నిర్మాణం.** 1 కొరింథీ. 1:10-15:57. ఈ పత్రిక యొక్క సంక్షిప్త వివరణ 2వ భాగం, నాలుగవ పాఠంలో ఇవ్వబడింది.

2వ కొరింథీ పత్రిక నిర్మాణము. 2 కొరింథీ. 1:8-12:21. ఈ పత్రిక యొక్క సంక్షిప్త వివరణ 2వ భాగం, ఐదవ పాఠంలో తెలియజేయబడింది.

6. **ముగింపు.**

1 కొరింథీ. 15:57, 58. పదిహేనవ అధ్యాయంలో ఉన్న గొప్ప అంత్యకాల సంభాషణకు ఈ వచనాలు ముగింపు కావచ్చు. పునరుత్థానము లేదని కొందరు చెప్పటం తేటగా కనపబడుతుంది. అదే సమయంలో క్రీస్తు మృతులలో నుండి లేచెనని ప్రకటించ బడుతూ ఉండెను (1 కొరింథీ. 15:12). కొంతమందైతే, బాప్తిస్మం పొందకుండా మరణించిన వారి బందువుల కొరకు బాప్తిస్మాన్ని పొందారు. బైబిలులో "ఆదామునందున్న మానవాళి" పరిస్థితిని గూర్చిన గొప్ప పాఠాలలో ఒక పాఠానికి ఇది ప్రేరణ. కాబట్టి, ఇది సరిపడిన ముగింపు. "మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి."

1 కొరింథీ. 16:18. పౌలు చందాను పోగు చేయడానికి కొరింథుకు తిరిగి వెళ్లాలని తన ప్రణాళికలను రూపొందించాడు. యేసు తిరిగి వచ్చునప్పుడు నిందలేని వారుగా కనబడు నిమిత్తం అతడు మరొక "శక్తివంతమైన" హెచ్చరికను చేస్తున్నాడు (1 కొరింథీ. 1:8; 16:13).

1 కొరింథీ. 16:19-24. ఎఫెసీ సంఘము నుండి వందనములు పంపబడ్డాయి, ప్రత్యేకంగా అకుల మరియు ప్రిస్కిల యింటి వద్ద కూడిన సంఘం నుండి వందనములు పంపబడ్డాయి. ఈ చివరి ముగింపులో చేర్చబడిన శాపం ప్రభువును ప్రేమించని వారెవరైనా ఉంటే వారి నిమిత్తమే పలుకబడింది.

**ముగించుట.** 2 కొరింథీ. 13:1-12. పౌలు తన అపొస్తలత్వపు అధికారమును బట్టి సంఘాన్ని క్రమశిక్షణలో పెట్టడానికున్న తన ప్రణాళికను వివరిస్తున్నాడు. ఇది సంఘము ఒక విషయాన్ని చేయాలని అతడు ఆజ్ఞాపించినదైయుండెను గనుక అతడు వారి నిమిత్తం అది చేయడానికి బలవంతం చేయబడలేదు (1 కొరింథీ. 5:6, 7). సంఘము భూమి మీద దేవుని ఆలయంగా మిగిలి ఉండటానికి తప్పక క్రమ శిక్షణలో పెట్టబడాలి.

**చివరి ముగింపు:** "సంపూర్ణులైయుండుడి, ఆదరణ కలిగియుండుడి, ఏక మనస్సుగలవారై యుండుడి, సమాధానముగా ఉండుడి; ప్రేమ సమాధాన ములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును" (2 కొరింథీ. 13:11-14).